పలిమెల : పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహదేవపూర్ : మ్యానిఫెస్టోతో బీఆర్ఎస్ నాయకులు

మహాముత్తారం : మ్యానిఫెస్టో విడుదల చేస్తున్న శ్రేణులు

మల్హార్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

- మంథనిలో పుట్ట మధు గెలుపు తథ్యం
- ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు
- పలు ఆలయాల్లో మ్యానిఫెస్టోకు పూజలు

పలిమెల, అక్టోబర్ 20 : రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం, మంథనిలో పుట్ట మధు గెలవడం ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, ప్రచార కమిటీ చైర్మన్ మట్టి సత్యం అన్నారు. గురువారం మండలంలోని మోదేడు ఆంజనేయస్వామి ఆలయంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలని పూజలు చేశారు. అనంతరం మ్యానిఫెస్టో ప్రతులను నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మోదేడుకు రోడ్డు సదుపాయం లేక కాలినడకన వచ్చిన రోజులను గుర్తుచేశారు. పుట్ట మధు గెలిచిన తర్వాతనే రహదారులు, వంతెనల నిర్మాణం జరిగిందన్నారు. మ్యానిఫెస్టోని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో చిడం నాగయ్య, జవ్వాజి పుష్పలత, అలం సత్యనారాయణ, పోచమల్లు, శంకర్, మాంతయ్య, రంజిత్, రాకేశ్, వెంకటేశ్, సుధాకర్, సురేశ్, కిష్టస్వామి, సూరి బాబు, సురేశ్, శ్రీను, రమేశ్, అశోక్, సారయ్య పాల్గొన్నారు.

మ్యానిఫెస్టోకు పూజలు

కాటారం : మండలంలోని ధన్వాడ దత్తాత్రేయ ఆలయంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు శుక్రవారం నాయకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు భారీ మెజార్టీతో గెలవాలని మొక్కకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు భూపెల్లి రాజు, వీరగోని కిరణ్ గౌడ్, కుమ్మరి అశోక్, ఏడుకొండలు, బోడ తిరుపతి, గోమాస మధుకర్, తులసిగారి రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్ : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై నాయకులు శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు నాగుల లక్ష్మారెడ్డి, శ్రీపతి బాపు, ఉప సర్పంచ్‌లు సల్మాన్ ఖాన్, రమేశ్ రెడ్డి, నాయకులు పెండ్యాల మనోహర్, కూరతోట శ్రీహరి, బాపు రావు, ప్రకాశ్, లింగాల రామయ్య, మెరుగు శేఖర్, కడార్ల శంకర్, రవిసాగర్, కిరణ్, గట్టయ్య పాల్గొన్నారు.

మహాముత్తారంలో..

మహాముత్తారం : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల, ఇంటింటా ప్రచారం శుక్రవారం పండుగలా సాగింది. మండల కేంద్రంలో నాయకులు మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలకు మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కల్వచర్ల రాజు, మాజీ జడ్‌పీటీసి మండల రాజిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సోమ శాంతకుమార్, మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, రాదారపు స్వామి, జాటోత్ జైపాల్‌నాయక్, బాలాజీ, జగన్‌నాయక్, మెండ వెంకటస్వామి, ముదురుకోళ్ళ రవి, రూపానాయక్, నాయకులు కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్హార్‌లో..

మల్హార్ : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. మ్యానిఫెస్టోలోని అంశాలపై ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సూర్య ప్రకాష్‌రావు, కోఆప్షన్ సభ్యుడు అయూబ్‌ఖాన్, శనిగరపు రమేశ్, మమతా నర్సయ్య, వేముల శ్రీశైలం, రాజేశ్వర్‌రావు, పంతకాని చంద్రకళ, కోట రవి గౌడ్, అన్ననేని మధు, తాడ్ర మల్లేశ్, గుమ్మడి రవీందర్, బండి రాజయ్య, వాల యాదగిరి రావు, జాగరి హరీశ్, ఎండీ తాజుద్దీన్, దిలీప్‌రావు, రాములు, కేసారపు రాజయ్య పాల్గొన్నారు.

కాళేశ్వరం : మ్యానిఫెస్టోను పంపిణీ చేస్తున్న తిరుపతి రెడ్డి

అన్నారంలో..

కాళేశ్వరం : రాబోయే ఎన్నికల్లో మంథని అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని మహదేవపూర్ పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి కోరారు. శుక్రవారం అన్నారంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిందన్నారు. మూడోసారి కూడా కేసీఆరే సీఎం అవుతారని, ఈ ప్రాంత అభివృద్ధి మరింత జరగాలంటే పుట్ట మధుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కాత్యాయనీ అలంకరణలో అమ్మవారు

కాళేశ్వరం, అక్టోబర్ 20 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి అనుబంధ శుభానంద, మహా సరస్వతి ఆలయాల్లో శుక్రవారం అమ్మవార్లు కాత్యాయని మాతగా దర్శనమిచ్చారు. మహా సరస్వతి ఆలయంలో మూలా నక్షత్ర హోమం, అనంతం అక్షరాభ్యాస పూజలు నిర్వహించారు. ప్రధాన ఆలయంలో ఉదయం గణపతి, లలితార్చన, పంచమి విశేష పూజ, గణపతి, నవగ్రహ, రుద్ర పంచసూక్త హోమం నిర్వహించారు. సాయంత్రం మూలమంత్ర చండీహోమం జరగగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పూజల్లో ఈవో మహేశ్, ధర్మకర్తలు అడప సమ్మయ్య, రాంరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్ : మండల కేంద్రంలోని గర్భగౌరీ ఆలయ ఆవరణలో దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహాసరస్వతిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు మాడుగుల చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో మహా సరస్వతీ హోమం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. కమిటీ సభ్యులు మోటం వెంకటేశ్వర్లు, మెరుగు నరసింహస్వామి, కేదారి నాగరాజు, అన్కారి అనిల్, మెరుగు లక్ష్మణ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతిగా అమ్మవారు..

కృష్ణకాలనీ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆయా కాలనీల్లో వెలసిన దుర్గామాత శుక్రవారం సరస్వతీ దేవి అంకరణలో దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణకాలనీలో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద 6వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనికా శ్రీనివాస్, రెడ్డికాలనీలో 30వ వార్డు కౌన్సిలర్ మాడ కమలా లక్ష్మారెడ్డి, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం : కాత్యాయని ఆలంకరణలో పార్వతి అమ్మవారు

వంతెనపై రాకపోకలు ప్రారంభం

టేకుమట్ల, అక్టోబర్ 20 : ఇటీవల వరదలకు టేకుమట్ల–రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగుపై ఉన్న బ్రిడ్జి కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతుండగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తాత్కాలిక వంతెన కోసం ప్రత్యేక నిధులను కేటాయించారు. దీంతో ప్రజలు నడిచివెళ్లేలా తయారు చేసిన ఇనుప వంతెనను శుక్రవారం బ్రిడ్జిపై అమర్చారు. కాలి నడకన వాగు దాటే ప్రజలకు ఇది సౌకర్యంగా ఉండగా, దీనిపై ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లేలా పనులు చేస్తున్నారు. వంతెన పునర్నిర్మాణానికి రూ. 5.50 కోట్లు మంజురు కాగా త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు తెలిసింది.

బ్రిడ్జిపై ఇనుప వంతెనను ఏర్పాటు చేస్తున్న సిబ్బంది


నియామక పత్రం అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి

బీఆర్ఎస్ మండల యూత్

ప్రధాన కార్యదర్శిగా అశోక్

కాటారం, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శిగా గుండ్లపల్లి అశోక్‌ను నియమించారు. పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు శుక్రవారం కాటారంలోని క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ బలోపేతానికి, పుట్ట మధు గెలుపునకు కృషి చేస్తానని అశోక్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో డ్రై డే

మహదేవపూర్, అక్టోబర్ 20 : మండలంలోని అంబటిపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామాల్లో డ్రై డే నిర్వహించారు. మురుగు నీరు వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ మాషూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గణపురంలో..

గణపురం : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గణపురం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష అన్నారు. శుక్రవారం మండలంలోని బుద్దారంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆశ కార్యర్తలతో డ్రై డే నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శివరాజ్, ఏఎన్ఎంలు సుజాత, ఆశ కార్యకర్తలు శోభ, లత, సఫియా, భార్గవి పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు

పాల్పడితే చర్యలు

కాటారం, అక్టోబర్ 20 : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలుంటాయని ఎస్ఐ అభినవ్ హెచ్చరించారు. మండలంలోని గట్లకుంట, కొత్తపల్లి గ్రామాల్లోని గుడుంబా స్థావరాలపై శుక్రవారం సాయంత్రం ఎక్సైజ్ పోలీసులతో కలిసి దాడులు చేపట్టారు. గ్రామాల్లోని రహస్య ప్రాంతాల్లో దాచిన 650 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామాల్లోకి ఎవరైనా అపరిచిత వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. అనంతరం వాహనాల తనిఖీలు చేపట్టారు.

బెల్లం పానకం ధ్వంసం చేస్తున్న ఎస్సై

ఎన్ఎంఎంఎస్ దరఖాస్తు

గడువు పెంపు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 20 : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకునే గడువును అక్టోబర్ 31 వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకార వేతనాల కోసం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గడువు పొడిగించిన సమాచారాన్ని విద్యార్థులకు చేరవేసి ఎక్కువ మంది స్కాలర్ షిప్‌నకు దరఖాస్తు చేసుకునేలా కృషి చేయాలని డీఈవో కోరారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **BHUPALPALLY Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **MOGILI LAXMI, W/O. SHANKAR,** Resident of Laxmareddypally, Karkapally, Bhupalpally. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Open place with A.C.C. Roof House bearing No. 4-126/1 to a Total extent of 501.06 Sq.Yards or 418.95 Sq.Mtrs., and plinth area A.C.C. Ground Floor 345 Sq.Feets. situated at Laxmareddypalli Village, Karkapalle Revenue Village, Ghanapur Mandal, Jayashankar Bhupalpally District, which is within the limits of Laxmareddypalli Grampanchayathi and within the Registration District Registrar and Joint Sub-Registrar Mulugu and bounded by: Boundaries: East: GP Road, West: House of Perumandla Sammaiah, North: Open place of Naluvala Komuraiah & House of K.Kumaraswamy, South: House of Gade Odelu & Open place of Jakkula Saraiah.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117